కాలమ్ దాటని కథ

## మోసం

అలంకార్ థియేటర్ ఆడజనంతో కిటకిటలాడుతోంది. మూ(డూపాయల్తో గ్లాసెడు కన్నీళ్ళు తెప్పించే ఆడవారి సెంటిమెంట్ సినిమాఆడుతోంది. కాలక్షేపానికి సిగరెట్ కాలుస్తూ కరెంట్ స్తంభాన్నానుకొని నిలబడ్డాను. ఓ సూలు వాలా చేమంతి పూల బుట్టనిండా ప్లాస్టిక్ పూలతో గుంపు పక్కనుంచి అడ్వర్టైజ్ చేస్తున్నాడు: ''అమ్మలారా! ఈ పూలు మాట్టానికి తల్లోకి ఎంతో ఆకర్షణీయంగా వుంటాయ్. విశేషమేమంటే ఈ పూల అడుగున పుప్పొడికి బదులు పేలను ఆకర్షించే రక్తం లాంటి ఎ(రని (దవం వుంది. (పువ్వు వత్తి చూపి (దవం వుందని నిరూపణ చేశాడు). ఈ పూలు ధరించి



రా(త్రి ని(దించినచో పేలు వున్నవారికి అవన్నీ ఈ పూవులోకి ఆకర్షింపబడివస్తాయ్. ఉదయం లేవగానే పూవు దులిపినచో తల్లోవున్న పేలన్నీకనబడతాయ్. (శమ లేని పని. పూవు ఖరీదు ఐదు రూపాయిలే!"అని పదే పదే చెప్తున్నాడు. బుట్టెడు పూలు అరగంటలో ఖాళీ. వాడు ఖాళీ బుట్టతో పక్క సందులోకి జారుకోగానే వెళ్ళి కాలర్ పట్టుకున్నాను. నన్ను చూసి వాడో వె(రినవ్వు నవ్వి 'కోటి విద్యల్లో యిదోటి భాయ్' అని నవ్వుతూ విదిలించుకొని వెళ్ళిపోయాడు. తెల్లముఖం వేయడం నా వంతైంది.

–రామారావు సంగు

# అమర్ ఖయామ్



కాయము రోగసంచయ నికాయము; సంపదసొంపు బుద్బుద
(పాయము; జీవితమ్ము నిరపాయము కాదనినారు పెద్ద; లో
(పేయసి! వేగ రమ్ము! మురిపించి, మెయిన్ మరపించి, యిమ్ము పా
నీయము యుష్మదీయ రమణీయ సుధామధురాధరీయమున్!

ఏడ్చుచు పుట్టినా రెపుడొ! యేడ్చుచు పోదురు రేపు! సాటివా
రేడ్చుదు రీర్ష్యతోడ; పెదయేడ్పుల సంత, జగ మ్మిదంత; ఇ
ట్లేడ్చుచు మొండి బంద(బతు కీడ్చుట మంచిదా! గోస్తనీ రస
మ్మొద్చుక (తావి కన్ను లరమోడ్చుట మంచిదొ నిశ్చయింపుమా!

అధరముపై రసార్ద్రి దరహాసము చిందులిడన్, బుజమ్ముపై
మధుకలశంబు దాల్చిన సుమధ్యను గంటిని పానశాల స
న్నిధి; ''ఇదియేమి'' టంటిని; కనీ కననట్లు కనెన్; ''మనోజ్ఞ మీ
మధుర రసంబు నీ వ్యథలు మాన్పగజాలు మహౌషధం'' బనెన్.

డాక్టర్ కరుణశ్రీ ''అమర్ ఖయామ్'' పద్యకావ్యం నుంచి